# బూర్గంపాడుకు ర్టీసీ బస్టాండ్కు మోక్షం కలిగించరా....?

- ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా బస్టాండు.
- యాచకులకు అడ్డాగా తయారైన బస్టాండు
-కబ్జాను ఆఫ్ చేయడానికి ప్రహరీ నిర్మాణం



నవంబర్:16/11/2024 పినపాక నియోజకవర్గం (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం నిత్యం రద్దీగా ఉండే బూర్గంపాడు మండల కేంద్రంలో బస్టాండ్ ను గతం పది సంవత్సరాల క్రితం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మాణం చేశారు. కేవలం కొన్ని నెలల మాత్రమే నిర్వహణ కొనసాగించి తరువాత గాలికి వదిలేశారు.ఆనాటి నుండి నేటి వరకు ఆర్టిసి అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని దృష్టి సారించడం లేదనేది అందరికీ తెలిసిన విషయమే. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిధులు వృధా అయ్యాయే తప్ప ఆ ప్రాంతవాసులకు గాని ప్రయాణికులు గానీ ఎటువంటి ఉపయోగం లేకపోవడంతో పాటు బస్టాండ్ సమీప ప్రాంతాలు కబ్జా జరుగుతున్నాయని విమర్శలు వచ్చిన నేపథ్యంలో హడావుడిగా ఇటీవల కాలంలో ప్రహరీ గోడ నిర్మాణం చేశారు. రేపు పెళ్లి ఉంది కబ్జాలకు దారి తీయకుండా చర్యలు చేపట్టారు కానీ నేటి వరకు కూడా బస్టాండ్ మాత్రం ప్రయాణికులకు ఉపయోగం లోకి రాలేదు. ఆ ప్రాంతంలో యాచకులు వలసదారులు ఆవాసాలు ఏర్పాటు చేసుకొని ఆ ప్రాంతంలో నివాసం ఉంటూ ఉన్నారు. అంతేకాకుండా అదే ప్రాంతంలో సీమ పంది మాంసం అమ్మకాలు, సంతనిర్వహిస్తూ ఉన్నారు.

అందుబాటులోకి తీసుకురారా తీసుకురాలేరా? గత పాలకులు నిర్లక్ష్యంగా వహించడం వలన అధికారులు పట్టించుకోని కారణంగా ఎంతో మందికి ఉపయోగపడే బస్టాండ్ మాత్రం ప్రయాణికులకు ఉపయోగపడే పరిస్థితి లేదు. ఇన్ని సంవత్సరాలు గడుస్తున్న ఆ వైపు అధికారులు కన్నెత్తి చూసే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరం. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బస్టాండు అందుబాటులోకి తీసుకురాలేకపోవటానికి ప్రధాన కారణం ఏమిటి. అధికారుల నిర్లక్ష్యమాలకువా అని ఈ ప్రాంతవాసులు ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రాంతంలో ప్రయాణికులు రాకపోకలు సాగించాలంటే రోడ్లపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఈ బస్టాండ్ అంతర్రాష్ట్ర పరిధిలో ఉండటం వలన కుక్కునూరు అశ్వారావుపేట వెళ్లే వారందరూ ఈ రహదారి వైపై వెళ్తారు దీంతోపాటు పాల్వంచ కొత్తగూడెం ఖమ్మం విజయవాడ మొలకలపల్లి దమ్మపేట తదితర ప్రాంతాలకు కూడా ఈ రోడ్డు వైపే వెళుతూ ఉంటారు నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ బస్టాండ్ అందుబాటులోకి తీసుకువస్తే ప్రయాణికులకు ఎండాకాలం వానాకాలం రక్షణ ఉండే అవకాశం ఉంటుంది. దీంతోపాటు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తే వ్యాపార సముదాయాలు కూడా అక్కడ ఎక్కువగానే వచ్చే అవకాశాలుంటాయి. భద్రాచలం మాదిరిగా రోడ్డు వైపు దుకాణ సముదాయాలు నిర్మాణం చేస్తే అవి కూడా కొనసాగే అవకాశాలుంటే ఆర్టీసీకి ఆదాయం కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి.

ఆ ప్రాంతంలో మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేసి బస్టాండు ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తే రాత్రి సమయంలో కూడా ప్రయాణికులు ఈ ప్రాంతం నుండి ప్రయాణం చేసే అవకాశాలుంటాయి. ఆంధ్ర తెలంగాణకు సరిహద్దు ప్రాంతంగా ఉండటంతో ఈ ప్రాంతం ఎక్కువగా రద్దీ ఉండే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఇకనైనా ఈ బస్టాండు ఆధునికరణ పనులు చేపట్టి మరల అందుబాటులోకి తీసుకురావాలని ఈ ప్రాంత వాసులు ప్రయాణికులు కోరుతున్నారు. ఆ దిశగా ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలు ఆర్టీసీ అధికారులు దృష్టి సారించి బస్టాండ్ ను మరమ్మతులు చేసి ఆ ప్రాంతంలో బస్సులు రాకపోకలు సాగేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నారు

# ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించిన ఎస్సై రాజ్ కుమార్.

- రోడ్డుపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు..

నవంబర్:16/11/2024 పినపాక నియోజకవర్గం, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక , మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు ఆరు కాలం పండించిన వరి ధాన్యం కుప్పలు రోడ్డుపై ఆరపోసి ప్రామాదాలకు కారణం కాకూడదని ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన పినపాక లో రహదారిపై ఆరబోసిన ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు రోడ్డుపై ధాన్యం అరోబోయారదని హెచ్చరించారు. వాహన దారులు కొన్ని సందర్భాల్లో చుసుకొక ధాన్యం కుప్పల పై వాహనం నడిపే ప్రమాదం జరిగే అవకాశలు అధికంగా ఉన్నాయన్నారు. రాత్రీ వేలల్లో వాహన దారులు ఆ ధాన్యం కుప్పలను గ్రహించలేరణని కాబట్టి రైతులేవ్వరు కూడా రోడ్డు పై వరి ధాన్యాన్ని అరోబోయవద్దని కోరారు. తమ



ప్రాణాలను నమ్ముకొని వారి కుటుంబాలు ఉంటాయన్నారు. ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# రైతును రారాజును చేయడమే నూజివీడు సీడ్స్ వారి లక్ష్యం

- నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం తోనే రైతులకు అధిక దిగుబడి
-నూజివీడు సీడ్స్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్

కొత్తగూడ నవంబర్ 16(వుదయం ప్రతినిధి )::రైతులను రారాజు గా తీర్చిదిద్దడమే -నూజివీడు సీడ్స్ లక్ష్యం అని,నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడంతోనే రైతులకు దిగుబడి- ఎక్కువ వస్తుందని నూజివీడు సీడ్స్ వరంగల్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్ అన్నారు. శనివారం రోజున మండలంలోని గుంజేడు గ్రామానికి చెందిన భూక్య భద్రు అనే రైతు పొలం లో వేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం పై నూజివీడు సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనకు హాజరైన ఏ ఎస్ ఎం మురళీమోహన్ మాట్లాడుతూ రైతులు అన్ని విధాల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి లాభాలను పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి వరి వంగడంతోనే సాధ్యమని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం రైతు వేసిన సంధ్య వరి వంగడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ యొక్క సంధ్య వరి వంగడం ఎటువంటి తెగుళ్ళకైనా తట్టుకుంటుందని, ఇతర రకాలతో పోల్చుకుంటే ఈ యొక్క సంధ్య వరి వంగడం అధిక గింజలను,అధిక బరువు ను కలిగి ఉంటుందని అన్నారు. నూజివీడు సీడ్స్ కంపెనీ గత 50 సంవత్సరాల నుండి రైతులకు మేలైన విత్తనాలను అందిస్తున్నదని ఈ యొక్క విత్తనాలను



వేసిన రైతులు అధిక లాభాలను పొందుతున్నారని అన్నారు. కావున రైతులు అంత కూడా అధిక దిగుబడి పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి నాణ్యమైన మేలైన విత్తనాలతోనే సాధ్యమని అన్నారు. ఈ యొక్క రైతు క్షేత్ర ప్రదర్శనకు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ సేల్స్ ఆఫీసర్ పి.నాగరాజు కొత్తగూడ టీ ఎఫ్ ఏ రాజ్ కూమార్, వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు...



నవంబర్:16/11/2024 (వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ప్రెస్ క్లబ్ ఆఫ్ మనబూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డొంకన. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని, అవినీతి అక్రమాలను వెరికితీయాలని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని జర్నలిస్ట్ అనేది చాలా గొప్ప వృత్తిగా భావించి అందరికీ ఆదర్శంగా ఉండేలాగా కొనసాగాలని సూచించారు. మంచి జరుగుతుందంటే ఎంతవరకైనా వెళ్లాలని సూచించారు. ప్రెస్ క్లబ్ మెంబర్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ లో అందరూ కలిసి మెలిసి ఉండడం, ఇలాంటి వేడుకలు చేయటం చాలా సంతోషకరమైన విషయమని వార్త తెలంగాణ జిల్లా ప్రతినిధి రత్నాకర్ అన్నారు. అందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజల ను చైతన్య పరచడం లోను, ప్రభుత్వనికి,ప్రజల కు, వారధిగా పనిచేయడం లో "మీడియా"ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. పలువురు సీనియర్ జర్నలిస్టలకు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, దామోదర్ రావు, ఆదినారాయణ సతీష్, మల్లేష్, గోపి, రత్నాకర్ ,రామ్, వెంకన్న, పిచ్చయ్య, రామారావు, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం...

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 15వ వార్డులో వరలక్ష్మి మహిళా సంఘం (మెప్మా) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బిడ్డ అని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే ప్రభుత్వం రేవంత్ రెడ్డీ ప్రభుత్వ మన్నారు రుణ మాఫీ రైతు భరోసా పై ప్రతి పక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు గత ప్రభుత్వంలో రుణ మాఫీ కి 5 ఏండ్లు సమయం పట్టింది నేడు రైతులను ఆగం చేస్తున్నారని ప్రతిపక్షాల మాటలు విని రైతులు ఆగం కావద్దు కోరారు సన్న వడ్లకు క్వింటాల్ కి 500 బోనస్ ఇస్తున్నామని రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు రైతులను రుణ విముక్తి చేయటం కోసమే 18 వేల కోట్లతో రుణ మాఫీ అమలు అమలు చేయడం జరిగిందన్నారు 15 వ వార్డు లో ప్రజలు నాయకులు కోరిక మేరకు 85 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న రైతు బజార్ ను ఉపయోగం లోకి తీసుకురావడం జరిగిందని పెద్ద ఎత్తున హోల్ సేల్ మార్కెట్ కు అడ్డాగా మారిందని కండ్ల పల్లి చెరువు నిత్యం జలకళ తో ఉండేలా చలిగల్ వద్ద తుమ్ ఓపెన్ చేశామన్నారు 15వ వార్డులో 5 ఏండ్లలో 3 కోట్లతో వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు శంకులపల్లి విజయ



పురీ ఇలా పట్టణంలో 12 జోన్ లు మార్పు చేయటం జరిగిందని టిఆర్ నగర్ లో యువత కోసం 5 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ కోసం ట్రైనింగ్ సెంటర్ కు త్వరలో భూమిపూజ జగిత్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు వార్డు లో కొన్ని సమస్యలు దృష్టికి వచ్చాయని పరిష్కారానీకి తన వంతుగా కృషి చేస్తానన్నారు పాత్రికేయులకు జాతీయ పత్రిక దినోత్సవ శభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం స్థానిక కౌన్సిలర్ తోట మల్లికార్జున్ ఏఓ శ్రీనివాస్ టిఎంసి రజిత కౌన్సిలర్ లు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రోగిని మార్గ మధ్యలో వదిలేసిన 108సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- పి ఏ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 16(వుదయం ప్రతినిధి): ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు మెరుగైన సేవలు అందించాల్సిన 108 సిబ్బంది గుండె నొప్పితో బాధపడుతున్న రోగికి మార్గమధ్యంలో వదిలిపెట్టిన 108 సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి శనివారం డిమాండ్ చేశారు. ఎవరికి ఏ ఆపద వచ్చి ప్రాణాపాయస్థితిలో ఉన్నా వారికి ముందుగా గుర్తొచ్చే వాహనం అంబులెన్స్ మనిషికి ప్రాణాలు కాపాడడంలో వాహనం పాత్ర ఎంత ఉన్నా అంతకు రెట్టింపు పాత్ర వాహనం నడిపే పైలెట్లది కొన ఊపిరితో కొట్టుమిట్టాడే వారికి వైద్య సేవలు అందిస్తూ మెరుగైన వైద్యం కోసం మెరుపు వేగంతో చేర్చాల్సిన బాధ్యత వారిదనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు.జయశంకర్ జిల్లాలో దానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ రోగుల ప్రాణాలను కాపాడాలనే బాధ్యతను మరిచి రోగిని మధ్యలోనే దింపేసి రోగుల ప్రాణాలతో చెలగాతమాడుతున్నారని ఆరోపించారు.తమ బందువు కుదురుపల్లి గ్రామానికి చెందిన శనిగరం బాపురెడ్డి గుండె నొప్పితో బాధపడుతుండడంతో మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చామని రోగిని పరీక్షించిన డాక్టర్ రోగికి హార్ట్ ప్రాబ్లమ్ ఉన్నదని వెంటనే మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.దానితో 108 కు కాల్ చేయగా అందుబాటులో లేదని చెప్పడంతో బాపు రెడ్డిని మెరుగైన చికిత్స అందించడానికి ప్రైవేటు వాహనంలో తీసుకెళ్తున్న క్రమంలో 108 కు కాల్ చేసామని అన్నారు. దీంతో భూపాల్ పల్లి సమీపంలో పేషెంట్ ని అంబులెన్స్ లో ఎక్కించుకుని పేషంట్ ను మెరుగైన చికిత్స కోసం తరలించే క్రమంలో 108 సిబ్బంది మా జిల్లా మేనేజర్ రోగిని వరంగల్ కి తీసుకె ళ్లద్దన్నాడు అని అంబులెన్స్ ఆపి రోగిని మార్గ మద్యం లో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లే గేట్ వద్ద దింపి వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు.కొద్ది నిమిషాల తర్వాత 108 జిల్లా మేనేజర్ అక్కడికి వచ్చి అంబులెన్స్ భూపాల్ పల్లి వరకు మాత్రమే వస్తుంది పేషెంట్ ను వరంగల్ వరకు తీసుక వెళ్ళలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చి



వెళ్ళిపోయాడని క్రమక్రమంగా రోగికి నొప్పి తీవ్రం కావడంతో ప్రైవేట్ వాహనంలో వరంగల్ కు చేర్చాల్సిన పరిస్థితి ఏర్పడిందాని వాపోయారు. మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ ఉందని రోగిని వరంగల్ కు తీసుకెళ్లాలని అడగగా అంబులెన్స్ లలో ఆక్సిజన్ సౌకర్యం లేదని 108 వాహనంలో వెళ్తే అన్ని సౌకర్యాలు ఉంటాయని అంబులెన్స్ డ్రైవర్ సూచించడం వెనుక ఆంతర్యమేమిటో అని ప్రశ్నించారు. తొందరలో తమకు ఏమి తోచలేదని దీంతో ప్రైవేట్ వాహనంలో తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో అంబులెన్స్ ఉన్న అవసరానికి అంబులెన్స్ సేవలు అందడం లేదని ఆరోపించారు. తమలాంటి వారికే ఇలా జరిగితే పేదవారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని గుండె నొప్పితో బాధపడుతున్న రోగిని అత్యవసరంగా తరలించాల్సిన క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అంబులెన్స్ డ్రైవర్లు,108 మేనేజర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హరితహారం కార్యక్రమ పనులను పరిశీలించిన కమీషనర్.

కరీంనగర్ టౌన్ నవంబర్ 16 (వుదయం) కరీంనగర్ నగరాన్ని గ్రీన్ సిటీగా మార్చేందుకు సిబ్బంది సక్రమంగా మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ లో శనివారం రోజు కమిషనర్ నగర పర్యటన చేశారు. నగరపాలక సంస్థ హరితహారం విభాగం సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి పరిశీలించారు. బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హరితహారం కార్మీకులను పనులు చేసేందుకు కావల్సిన పనిముట్లు ఉన్నాయా లేదా అని స్వయంగా కార్మీకులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో హరితహారం లో నాటిన మొక్కల సంరక్షణ చర్యలపై కార్మీకులకు మరియు అధికారులకు పలు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా నగరపాలక సంస్థ ద్వారా పట్టణ ప్రకృతి వనాలు, చిట్టడవులు, యాదాద్రి, మియావాకి, మరియు డివైడర్లలో నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. సమయం ప్రకారం ప్రతి మొక్కలు నీరు



అందించడంతో పాటు ఎలాంటి కలుపు మొక్కలు ఉన్న తొలగించాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను ఏపుగా పెంచేలా చర్యలు తీస్కోవాలని అన్నారు. పనిముట్ల కొరత ఉంటే ఇంజనీరింగ్ అధికారులకు తెలిసి కావల్సిన పనిముట్లను తెప్పించుకొవాలన్నారు. ఎక్కడ మొక్కలు ఎండి పోకుండ చూడటంతో పాటు ట్రీగార్డ్స్ పడిపోయి ఉంటే వాటిని సరి చేయాలని ఆదేశించారు. మొక్కల మధ్య ఎలాంటి కలుపు మొక్క లేకుండ శుభ్రపరిచి అవసరాన్ని బట్టి మొక్కలకు ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# బూర్గంపాడుకు ఆర్టీసీ బస్టాండ్‌కు మోక్షం కలిగించరా....?

- ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా బస్టాండు.
- యాచకులకు అడ్డాగా తయారైన బస్టాండు
-కబ్జాను ఆఫ్ చేయడానికి ప్రహరీ నిర్మాణం



నవంబర్:16/11/2024 పినపాక నియోజకవర్గం (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం నిత్యం రద్దీగా ఉండే బూర్గంపాడు మండల కేంద్రంలో బస్టాండ్ ను గతం పది సంవత్సరాల క్రితం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మాణం చేశారు. కేవలం కొన్ని నెలల మాత్రమే నిర్వహణ కొనసాగించి తరువాత గాలికి వదిలేశారు.ఆనాటి నుండి నేటి వరకు ఆర్టిసి అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని దృష్టి సారించడం లేదనేది అందరికీ తెలిసిన విషయమే. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిధులు వృధా అయ్యాయే తప్ప ఆ ప్రాంతవాసులకు గాని ప్రయాణికులు గానీ ఎటువంటి ఉపయోగం లేకపోవడంతో పాటు బస్టాండ్ సమీప ప్రాంతాలు కబ్జా జరుగుతున్నాయని విమర్శలు వచ్చిన నేపథ్యంలో హడావుడిగా ఇటీవల కాలంలో ప్రహరీ గోడ నిర్మాణం చేశారు. రేపు పెళ్లి ఉంది కబ్జాలకు దారి తీయకుండా చర్యలు చేపట్టారు కానీ నేటి వరకు కూడా బస్టాండ్ మాత్రం ప్రయాణికులకు ఉపయోగం లోకి రాలేదు. ఆ ప్రాంతంలో యాచకులు వలసదారులు ఆవాసాలు ఏర్పాటు చేసుకొని ఆ ప్రాంతంలో నివాసం ఉంటూ ఉన్నారు. అంతేకాకుండా అదే ప్రాంతంలో సీమ పంది మాంసం అమ్మకాలు, సంతనిర్వహిస్తూ ఉన్నారు.

అందుబాటులోకి తీసుకురారా తీసుకురాలేరా? గత పాలకులు నిర్లక్ష్యంగా వహించడం వలన అధికారులు పట్టించుకోని కారణంగా ఎంతో మందికి ఉపయోగపడే బస్టాండ్ మాత్రం ప్రయాణికులకు ఉపయోగపడే పరిస్థితి లేదు. ఇన్ని సంవత్సరాలు గడుస్తున్న ఆ వైపు అధికారులు కన్నీటి చూసే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరం. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బస్టాండు అందుబాటులోకి తీసుకురాలేకపోవటానికి ప్రధాన కారణం ఏమిటి. అధికారుల నిర్లక్ష్యమాలకుమా అని ఈ ప్రాంతవాసులు ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రాంతంలో ప్రయాణికులు రాకపోకలు సాగించాలంటే రోడ్లపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఈ బస్టాండ్ అంతర్రాష్ట్ర పరిధిలో ఉండటం వలన కుక్కునూరు అశ్వారావుపేట వెళ్లే వారందరూ ఈ రహదారి వైపై వెళ్తారు దీంతోపాటు పాల్వంచ కొత్తగూడెం ఖమ్మం విజయవాడ మొలకలపల్లి దమ్మపేట తదితర ప్రాంతాలకు కూడా ఈ రోడ్డు వైపే వెళుతూ ఉంటారు నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ బస్టాండ్ అందుబాటులోకి తీసుకువస్తే ప్రయాణికులకు ఎండాకాలం వానాకాలం రక్షణ ఉండే అవకాశం ఉంటుంది. దీంతోపాటు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తే వ్యాపార సముదాయాలు కూడా అక్కడ ఎక్కువగానే వచ్చే అవకాశాలుంటాయి. భద్రాచలం మాదిరిగా రోడ్డు వైపు దుకాణ సముదాయాలు నిర్మాణం చేస్తే అవి కూడా కొనసాగే అవకాశాలుంటే ఆర్టీసీకి ఆదాయం కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి.

ఆ ప్రాంతంలో మరుగుదొడ్లు సౌకర్యం ఏర్పాటు చేసి బస్టాండు ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తే రాత్రి సమయంలో కూడా ప్రయాణికులు ఈ ప్రాంతం నుండి ప్రయాణం చేసే అవకాశాలుంటాయి. ఆంధ్ర తెలంగాణకు సరిహద్దు ప్రాంతంగా ఉండటంతో ఈ ప్రాంతం ఎక్కువగా రద్దీ ఉండే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఇకనైనా ఈ బస్టాండు ఆధునికరణ పనులు చేపట్టి మరల అందుబాటులోకి తీసుకురావాలని ఈ ప్రాంత వాసులు ప్రయాణికులు కోరుతున్నారు. ఆ దిశగా ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలు ఆర్టీసీ అధికారులు దృష్టి సారించి బస్టాండ్ ను మరమ్మతులు చేసి ఆ ప్రాంతంలో బస్సులు రాకపోకలు సాగేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నారు

# ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించిన ఎస్సై రాజ్ కుమార్.

- రోడ్డుపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు..

నవంబర్:16/11/2024 పినపాక నియోజకవర్గం, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక , మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు ఆరు కాలం పండించిన వరి ధాన్యం కుప్పలు రోడ్డుపై ఆరపోసి ప్రామాదాలకు కారణం కాకూడదని ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన పినపాక లో రహదారిపై ఆరబోసిన ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు రోడ్డుపై ధాన్యం అరోబోయారదని హెచ్చరించారు. వాహన దారులు కొన్ని సందర్భాల్లో చుసుకొక ధాన్యం కుప్పల పై వాహనం నడిపే ప్రమాదం జరిగే అవకాశలు అధికంగా ఉన్నాయన్నారు. రాత్రీ వేలల్లో వాహన దారులు ఆ ధాన్యం కుప్పలను గ్రహించలేరణని కాబట్టి రైతులేవ్వరు కూడా రోడ్డు పై వరి ధాన్యాన్ని అరోబోయవద్దని కోరారు. తమ ప్రాణాలను నమ్ముకొని వారి కుటుంబాలు ఉంటాయన్నారు. ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.



# రైతును రారాజును చేయడమే నూజివీడు సీడ్స్ వారి లక్ష్యం

- నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం తోనే రైతులకు అధిక దిగుబడి
-నూజివీడు సీడ్స్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్

కొత్తగూడ నవంబర్ 16(వుదయం ప్రతినిధి )::రైతులను రారాజు గా తీర్చిదిద్దడమే –నూజివీడు సీడ్స్ లక్ష్యం అని,నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడంతోనే రైతులకు దిగుబడి– ఎక్కువ వస్తుందని నూజివీడు సీడ్స్ వరంగల్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్ అన్నారు. శనివారం రోజున మండలంలోని గుంజేడు గ్రామానికి చెందిన భూక్య భద్రు అనే రైతు పొలం లో వేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం పై నూజివీడు సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనకు హాజరైన ఏ ఎస్ ఎం మురళీమోహన్ మాట్లాడుతూ రైతులు అన్ని విధాల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి లాభాలను పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి వరి వంగడంతోనే సాధ్యమని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం రైతు వేసిన సంధ్య వరి వంగడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ యొక్క సంధ్య వరి వంగడం ఎటువంటి తెగుళ్ళకైనా తట్టుకుంటుందని, ఇతర రకాలతో పోల్చుకుంటే ఈ యొక్క సంధ్య వరి వంగడం అధిక గింజలను,అధిక బరువు ను కలిగి ఉంటుందని అన్నారు. నూజివీడు సీడ్స్ కంపెనీ గత 50 సంవత్సరాల నుండి రైతులకు మేలైన విత్తనాలను అందిస్తున్నదని ఈ యొక్క విత్తనాలను వేసిన రైతులు అధిక లాభాలను పొందుతున్నారని అన్నారు. కావున రైతులు అంత కూడా అధిక దిగుబడి పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి నాణ్యమైన మేలైన విత్తనాలతోనే సాధ్యమని అన్నారు. ఈ యొక్క రైతు క్షేత్ర ప్రదర్శనకు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ సేల్స్ ఆఫీసర్ పి.నాగరాజు కొత్తగూడ టీ ఎఫ్ ఏ రాజ్ కూమార్, వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు...



నవంబర్:16/11/2024 (వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ప్రెస్ క్లబ్ ఆఫ్ మనబూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డొంకన. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని, అవినీతి అక్రమాలను వెరికితీయాలని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని జర్నలిస్ట్ అనేది చాలా గొప్ప వృత్తిగా భావించి అందరికీ ఆదర్శంగా ఉండేలాగా కొనసాగాలని సూచించారు. మంచి జరుగుతుందంటే ఎంతవరకైనా వెళ్లాలని సూచించారు. ప్రెస్ క్లబ్ సెంబర్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ లో అందరూ కలిసి మెలిసి ఉండడం, ఇలాంటి వేడుకలు చేయటం చాలా సంతోషకరమైన విషయమని వార్త తెలంగాణ జిల్లా ప్రతినిధి రత్నాకర్ అన్నారు. అందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజల ను చైతన్య పరచడం లోను, ప్రభుత్వనికి,ప్రజల కు, వారధిగా పనిచేయడం లో "మీడియా"ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. పలువురు సీనియర్ జర్నలిస్టులకు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, దామోదర్ రావు, ఆదినారాయణ సతీష్, మల్లేష్, గోపి, రత్నాకర్ ,రామ్, వెంకన్న, పిచ్చయ్య, రామారావు, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం...

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 15వ వార్డులో వరలక్ష్మి మహిళా సంఘం (మెప్మా) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బిడ్డ అని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే ప్రభుత్వం రేవంత్ రెడ్డీ ప్రభుత్వ మన్నారు రుణ మాఫీ రైతు భరోసా పై ప్రతి పక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు గత ప్రభుత్వంలో రుణ మాఫీ కి 5 ఏండ్లు సమయం పట్టింది నేడు రైతులను ఆగం చేస్తున్నారని ప్రతిపక్షాల మాటలు విని రైతులు ఆగం కావద్దు కోరారు సన్న వడ్లకు క్వింటాల్ కి 500 బోనస్ ఇస్తున్నామని రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు రైతులను రుణ విముక్తి చేయటం కోసమే 18 వేల కోట్లతో రుణ మాఫీ అమలు అమలు చేయడం జరిగిందన్నారు 15 వ వార్డు లో ప్రజలు నాయకులు కొరిక మేరకు 85 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న రైతు బజార్ ను ఉపయోగం లోకి తీసుకురావడం జరిగిందని పెద్ద ఎత్తున హెూల్ సేల్ మార్కెట్ కు అడ్డాగా మారిందని కండ్ల పల్లి చెరువు నిత్యం జలకళ తో ఉండేలా చలిగల్ వద్ద తుమ్ ఓపెన్ చేశామన్నారు 15వ వార్డులో 5 ఏండ్లలో 3 కోట్లతో వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు శంకులపల్లి విజయపురీ ఇలా పట్టణంలో 12 జోన్ లు మార్పు చేయటం జరిగిందని టిఆర్ నగర్ లో యువత కోసం 5 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ కోసం ట్రెనింగ్ సెంటర్ కు త్వరలో భూమిపూజ జగిత్యాల అభివృద్ధి కోనం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు వార్డు లో కొన్ని సమస్యలు దృష్టికి వచ్చాయని పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు పాత్రికేయులకు జాతీయ పత్రిక దినోత్సవ శభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం స్థానిక కౌన్సిలర్ తోట మల్లికార్జున్ ఏఓ శ్రీనివాస్ టిఎంసి రజిత కౌన్సిలర్ లు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రోగిని మార్గ మధ్యలో వదిలేసిన 108సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- పి ఏ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 16(వుదయం ప్రతినిధి): ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు మెరుగైన సేవలు అందించాల్సిన 108 సిబ్బంది గుండె నొప్పితో బాధపడుతున్న రోగికి మార్గమధ్యంలో వదిలిపెట్టిన 108 సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి శనివారం డిమాండ్ చేశారు. ఎవరికి ఏ ఆపద వచ్చి ప్రాణాపాయస్థితిలో ఉన్నా వారికి ముందుగా గుర్తొచ్చే వాహనం అంబులెన్స్ మనిషికి ప్రాణాలు కాపాడడంలో వాహనం పాత్ర ఎంత ఉన్నా అంతకు రెట్టింపు పాత్ర వాహనం నడిపే పైలెట్లది కొన ఊపిరితో కొట్టుమిట్టాడే వారికి వైద్య సేవలు అందిస్తూ మెరుగైన వైద్యం కోసం మెరుపు వేగంతో చేర్చాల్సిన బాధ్యత వారిదనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు.జయశంకర్ జిల్లాలో దానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ రోగుల ప్రాణాలను కాపాడాలనే బాధ్యతను మరిచి రోగిని మధ్యలోనే దింపేసి రోగుల ప్రాణాలతో చెలగాతమాడుతున్నారని ఆరోపించారు.తమ బందువు కుదురుపల్లి గ్రామానికి చెందిన శనిగరం బాపురెడ్డి గుండె నొప్పితో బాధపడుతుండడంతో మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చామని రోగిని పరీక్షించిన డాక్టర్ రోగికి హార్ట్ ప్రాబ్లమ్ ఉన్నదని వెంటనే మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.దానితో 108 కు కాల్ చేయాగా అందుబాటులో లేదని చెప్పడంతో బాపు రెడ్డిని మెరుగైన చికిత్స అందించడానికి ప్రైవేటు వాహనంలో తీసుకెళ్తున్న క్రమంలో 108 కు కాల్ చేసామని అన్నారు. దీంతో భూపాల్ పల్లి సమీపంలో పేషెంట్ ని అంబులెన్స్ లో ఎక్కుంచుకుని పేషంట్ ను మెరుగైన చికిత్స కోసం తరలించే క్రమంలో 108 సిబ్బంది మా జిల్లా మేనేజర్ రోగిని వరంగల్ కి తీసుకె ళ్లద్దన్నాడు అని అంబులెన్స్ ఆపి రోగిని మార్గ మధ్యం లో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లే గేట్ వద్ద దింపి వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు.కొద్ది నిమిషాల తర్వాత 108 జిల్లా మేనేజర్ అక్కడికి వచ్చి అంబులెన్స్ భూపాల్ పల్లి వరకు మాత్రమే వస్తుంది పేషెంట్ ను వరంగల్ వరకు తీసుక వెళ్ళలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చి వెళ్ళిపోయాడని క్రమక్రమంగా రోగికి నొప్పి తీవ్రం కావడంతో ప్రైవేట్ వాహనంలో వరంగల్ కు చేర్చాల్సిన పరిస్థితి ఏర్పడిందాని వాపోయారు. మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ ఉందని రోగిని వరంగల్ కు తీసుకెళ్లాలని అడగగా అంబులెన్స్ లలో ఆక్సిజన్ సౌకర్యం లేదని 108 వాహనంలో వెళ్తే అన్ని సౌకర్యాలు ఉంటాయని అంబులెన్స్ డ్రైవర్ సూచించడం వెనుక ఆంతర్యమేమిటో అని ప్రశ్నించారు. తొందరలో తమకు ఏమి తోచలేదని దీంతో ప్రైవేట్ వాహనంలో తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో అంబులెన్స్ ఉన్న అవసరానికి అంబులెన్స్ సేవలు అందడం లేదని ఆరోపించారు. తమలాంటి వారికే ఇలా జరిగితే పేదవారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని గుండె నొప్పితో బాధపడుతున్న రోగిని అత్యవసరంగా తరలించాల్సిన క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అంబులెన్స్ డ్రైవర్లు,108 మేనేజర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హరితహారం కార్యక్రమ పనులను పరిశీలించిన కమీషనర్.



కరీంనగర్ టౌన్ నవంబర్ 16 (వుదయం) కరీంనగర్ నగరాన్ని గ్రీన్ సిటీగా మార్చేందుకు సిబ్బంది సక్రమంగా మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ లో శనివారం రోజు కమిషనర్ నగర పర్యటన చేశారు. నగరపాలక సంస్థ హరితహారం విభాగం సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి పరిశీలించారు. బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హరితహారం కార్మీకులను పనులు చేసేందుకు కావల్సిన పనిముట్లు ఉన్నాయా లేదా అని స్వయంగా కార్మీకులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో హరితహారం లో నాటిన మొక్కల సంరక్షణ చర్యలపై కార్మీకులకు మరియు అధికారులకు పలు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా నగరపాలక సంస్థ ద్వారా పట్టణ ప్రకృతి వనాలు, చిట్టడవులు, యాదాద్రి, మియావాకి, మరియు డివైడర్లలో నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. సమయం ప్రకారం ప్రతి మొక్కలు నీరు అందించడంతో పాటు ఎలాంటి కలుపు మొక్కలు ఉన్న తొలగించాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను ఏపుగా పెంచేలా చర్యలు తీస్కోవాలని అన్నారు. పనిముట్ల కొరత ఉంటే ఇంజనీరింగ్ అధికారులకు తెలిసి కావల్సిన పనిముట్లను తెప్పించుకొవాలన్నారు. ఎక్కడ మొక్కలు ఎండి పోకుండ చూడటంతో పాటు ట్రీగార్డ్స్ పడిపోయి ఉంటే వాటిని సరి చేయాలని ఆదేశించారు. మొక్కల మద్య ఎలాంటి కలుపు మొక్క లేకుండ శుభ్రపరిచి అవసరాన్ని బట్టి మొక్కలకు ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణును మాజి ఎంపీపీ సారయ్య సన్మానించిదయం



పెద్దపల్లి, నవంబర్ 16 (వుదయం): పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణును శ్రీరాంపూర్ మాజి ఎంపీపీ గోపగోని సారయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి, శాలువాతో సన్మానించారు. అదనపు కలెక్టర్‌కి మర్యాద తెలియజేస్తూ, ఆయన చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో మేలు చేస్తాయని ప్రశంసించారు.సమావేశం సందర్భంగా శ్రీరాంపూర్ మండలంలో జరుగుతున్న ప్రధాన సమస్యలపై చర్చించారు. శుద్ధి నీటి సరఫరా, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా మరియు వైద్య సేవల అభివృద్ధి వంటి అంశాలను కీలకంగా ప్రస్తావించారు. అదనపు కలెక్టర్‌కి సమస్యలపై పూర్తి వివరాలు అందజేస్తూ వీటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో అరెల్లి రమేష్, సురేష్, పోల్సని సునీల్ రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సమావేశం ప్రాంత ప్రజల్లో విశేష ఆకర్షణను సంతరించుకుంది.

# కాకా కుటుంబం ప్రజా సేవకే అంకితం..



బెల్లంపల్లి, నవంబరు16 (వుదయం ప్రతినిధి)కాకా కుటుంబం ప్రజా సేవకె అంకితమని మాజీ మంత్రి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. మనిషి జీవితంలో కంటి చూపు ఎంతో ముఖ్యమని అన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధి తో పాటు ప్రజలందరూ ఆరోగ్యనగా ఉండాలనే లక్ష్యంతో శనివారం ఎమ్మెల్యే తనయ గడ్డం వర్ష ఆధ్వర్యంలో నెన్నెల మండల ప్రజలకు బెల్లంపల్లి వంద పడకల ఆసుపత్రిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యే గా గెలిపించారాని ఎలాంటి లాభపేక్ష లేకుండా నిస్వార్థంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడానికే ఎమ్మెల్యే అయ్యానని రాబోయే రోజుల్లో అన్ని మండలాల ప్రజలకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సోమవారం నుండి బెల్లంపల్లి పట్టణంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, గడ్డం వర్ష, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల స్వేత, కౌన్సిలర్ బండి ప్రభాకర్, నెన్నెల మండల నాయకులు మల్లగౌడ్, హరీష్ గౌడ్, ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మధు మేహా వ్యాధి గుర్తింపు తోనే నియంత్రణ

**–లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వైద్య పరీక్షలు**



ధర్మపురి, నవంబర్ 16(వుదయం విలేకరి): మధుమేహ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నియంత్రించవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు రావర్తి నర్సయ్య పేర్కొన్నారు. ధర్మపురిలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సంగివాడ వద్ద ఉచితంగా మధుమేహ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారు130 మంది హాజరు కాగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాపర్తి.నర్సయ్యఉపాధ్యక్షుడు అప్పల. రాజ లింగం,జెడ్సీ ఇందారపు. రామకృష్ణ,డిసి జక్కు రవీందర్ మామిడాల. రవీందర్,నర్జరావు పప్పుల. శ్రీనివాస్,సాయిని. సత్య నారాయణ,ట్రెజరర్ సిరిపతి. రాజన్న,పైడి. మారుతిపాల్గొన్నారు.

# పత్రిక ముద్రన కేంద్రాన్ని సందర్శించిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు.



కరీంనగర్ టౌన్ నవంబర్ 16 (వుదయం) పత్రికల ద్వారా సమాజంలో అవగాహన పెరుగుతుందని మరియు ప్రజలకు కావలసిన అవసరాలను సమకూర్చవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ టెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయ పత్రిక దినోత్సవాని పురస్కరించుకొని పత్రికా ముద్రణ కేంద్రానికి బయలుదేరే ముందు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు సమాజ అభివృద్ధికి ప్రతీకలని మరియు అన్ని రకాలుగా దోహదపడతాయని తెలుపుతూ ప్రతి ఒక్కరు పత్రిక ఫటన పెంపొందించుకోవాలని మరియు నమాజం పట్ల అవగాహనను పెంపొందించుకొని నమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని వారు చెప్పారు దేశ విదేశాలలో సైతం సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నప్పటికీ పత్రిక పారదర్శక కథనాల ద్వారా ప్రభుత్వాన్ని జాగృతం చేయవచ్చని అభిప్రాయపడ్డారు. జాతీయ పత్రిక దినోత్సవం పరిష్కరించుకొని విద్యార్థులు వివిధ పత్రిక రంగాలలో విధులు నిర్వహిస్తున్న పాత్రికేయ మిత్రులకు, సోదరులకు శుభాభినందనలు తెలియజేశారు. పత్రిక ముద్రణ కేంద్రంలో విద్యార్థులు వివిధ విభాగాలను సందర్శించి పత్రిక ముద్రించే విధానాన్ని యంత్రాల పని తిరుని తెలుసుకున్నారు మరియు పత్రిక ముద్రణకు తీసుకోవలసిన పలు జాగ్రత్తలగురించి పిల్లలకు సిబ్బంది తెలిజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు

జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మి కాంత రావు.. (వుదయంప్రతినిది)కామారెడ్డి మద్నూర్ ప్రభుత్వనికి మధ్యలో వరదిగా ఉంటూ సమస్యలను వెలుగులో తీసుకొచ్చే పత్రిక సోదరులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు..




# చెన్నారావుపేట సహకార సంఘంలో ఏం జరుగుతుంది?

**అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల కీచులాట. ఆందోళనలో రైతులు.**

**సామాన్య రైతులు రుణాలు పొందే నా!**

చెన్నరావుపేట ,నవంబర్16(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల కేంద్రంలోని సహకార సంఘంలో దాదాపు 5 వేలకు పైగా రైతులు రుణాలు మాఫీ అయిన రైతులకు మళ్లీ రుణాలు ఇచ్చి ప్రస్తుతం కొత్త రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో సహకార సంఘంలో ఏం జరుగుతుందో ?అంతు పట్టని విషయంగా మారింది. గత కొంతకాలంగా కొత్త రైతులకు రుణాలు మంజూరు చేసే విషయంలో పాలకవర్గంలోని కొందరు డైరెక్టర్లు టిఆర్ఎస్ అనుకూలంగా కొందరు డైరెక్టర్లు కాంగ్రెస్ కు అనుకూలంగా రైతులను వేరు వేరు చేస్తూ రుణాలు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుందని ఈరోజు అనగా శనివారం నాడు ఉప్పరపల్లి గ్రామానికి చెందిన డైరెక్టర్ మరియు వైస్ చైర్మన్ చింత క్రింది వంశీ సహకార సంఘం పరిధిలో కొందరు రైతులను కూర్చోబెట్టుకొని మాట్లాడుతుండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన భూక్య సురేష్ చైర్మన్ ఛాంబర్ లోకి వచ్చి కొందరు రైతులతో మాట్లాడుతుండగా సహకార సంఘం పరిధిలో డైరెక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మాట్లాడగా దానికి సమాధానం చెబుతూ వైస్ చైర్మన్ మీరు ఎమ్మెల్యే పేరు చెప్పుకొని ఎమ్మెల్యేను బదనాం చేస్తున్నారని అనగా దానికి స్పందించిన సురేష్ ఎమ్మెల్యే ని బదనాం చేస్తున్నాం.అనడానికి నీవు ఎవ్వడివిరా!అంటూ వాదనకు దిగగా ఇరువర్గాలు మాటకు మాట అనుకుంటూ వాదనకు దిగారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ మమ్మల్ని ఎమ్మెల్యే పోయి ఇక్కడ విషయాన్ని గమనించమని చెప్తేనే వచ్చామని దానికి కొందరు డైరెక్టర్లు ఓర్వలేకపోతున్నారని వైస్ చైర్మన్ తో వాదనకు దిగగా పార్టీ నాయకులయితే నాయకుల్లాగా వ్యవహరించాలి కానీ రౌడి లాగా వ్యవహరించవద్దని వైస్ చైర్మన్ అన్నాడని కాంగ్రెస్ వర్గీయులు వాదనకు దిగుతూ ఉండగా అక్కడే ఉన్న కొందరు టీఆర్ఎస్ కార్యకర్తలు కూడా వాదనకు దిగారు. ఈ విషయం చిలిపి చిలిపి గాలి వానల తయారై పెద్ద గొడవ లాగా తయారయ్యే అవకాశం ఉన్నదని కొందరు రైతులు నర్సంపేట ఏసీపి కి ఫోన్ చేయగా చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణ మూర్తి హెడ్ కానిస్టేబుల్ ఇష్తార్ లు రాగా గొడవ సద్దుమనగకపోవడంతో నెక్కొండ ఎస్సై మరియు నర్సంపేట సీఐలు వచ్చి టిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను పిలిచి మాట్లాడి రైతులందరిని పంపించి వేయడం జరిగింది. అనంతరం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సమావేశం జరిగింది. రైతు రుణాలు సోమవారం నుండి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.







# నిరంతర "ప్రజా సేవకుడు " పగడాల సైదన్న"

**పేదలకు సహాయం చేయడం ఆయన నైజం**

**గ్రామంలో ఏ ఆపదైనా గుర్తొచ్చే వ్యక్తి సైదన్న.**

తిరుమలగిరి సాగర్ ,నవంబర్16(వుదయం ప్రతినిధి): ఎంతోమందికి ఎన్నో ఆస్తులు కోట్లు ఉన్నా ఒక వ్యక్తి మరో వ్యక్తికి ఆర్థికంగా సహాయం చేయాలంటే పలు విధాలుగా ఆలోచించే రోజులివి కానీ తిరుమలగిరి సాగర్ మండల ప్రధాన కేంద్రమునకు చెందిన పగడాల సైదులు నిరంతరం ప్రజా సేవకుడిగా, పేద ప్రజల యొక్క ఆపదను తన ఆపదిగా భావించి వారికి తన తోచినంత సహాయం చేస్తూ గ్రామంలో మానవత్వం చాటుకుంటున్నారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అందరికీ గుర్తొచ్చే వ్యక్తి పగడాల సైదులు ఆయన చేసిన సేవలు గ్రామంలో మరియు చుట్టుపక్క గ్రామాలలో అనేకం మానవత్వంలకు మారుపేరు పగడాల సైదులు ఆయన చేస్తున్న సేవలకు నిదర్శనం ఎవరైనా కుటుంబంలో వ్యక్తి చనిపోతే ఆ కుటుంబంలో ఒక పదివేల రూపాయలు, ఆడబిడ్డ పెళ్లిళ్లకు ఐదువేల రూపాయలు, పేదవారు ఏదైనా ప్రమాదానికి గురైతే వారికి ఆర్థికంగా తన వంతు సహాయం చేస్తూ కుల మతాలకతీతంగా పేద ప్రజల ఆపద్బాంధవుడిగా గ్రామంలో పేరు తెచ్చుకుంటున్నారు ఆయన చేస్తున్న సేవలు శనివారం నాడు మండల ప్రధాన కేంద్రంలో కున్రెడ్డి భారతమ్మ కి వైద్య ఖర్చుల నిమిత్తం ఆసుపత్రికి పదివేల రూపాయలు , ఉపేందర్ కూతురు ఆనంద్ కి 5000 రూపాయలు సహాయం చేసి వారికి నేనున్నా అని భరోసా ఇస్తున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఇరిగి శ్రీను, సత్రశాల వెంకటయ్య, కాశీ మల్ల నాగరాజు, తదితరులు ఉన్నారు



# చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి

**డీలిమిటేషన్ తో ముడి పెట్టవద్దని వినతి**

**– మహిళా సమఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి**

హనుమకొండ, నవంబర్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : దేశ అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచేందుకు మహిళా సాధికారికను సాధించేందుకు ఉద్దేశించిన నారీ శక్తివంతం ఆక్ట్ 2023 ను తక్షణమే అమలు చేసి దేశ పార్లమెంటులో మహిళ మేధో శక్తిని వినియోగంలోకి తీసుకువచ్చి దేశ అభివృద్ధిలో చట్టాలు చేయడంలో మహిళల భాగస్వామ్యాన్ని తక్షణమే వినియోగంలోకి తేవాలని నేదునూరి జ్యోతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు శనివారం రోజున పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనిలో జిల్లా మహాసభ తిరుమల అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ డీలిమిటేషన్ పేరుతో 2029 దాకా రిజర్వేషన్లు వాయిదా వేయకూడదని తక్షణమే 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని తెలిపారు పిత్రు స్వామికి ఆధిపత్యం పోయి మాతృ స్వామికి వ్యవస్థ రావాలని అందుకు భారత జాతీయ మహిళా సమాఖ్య తన ఉద్యమాలను ఉధృతం చేస్తుందన్నారు తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఇచ్చినటువంటి గ్యారెంటీలను వెంటనే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్లు ఇందిరా మహిళా శక్తి సంఘాలకు ఇవ్వాలని నిర్ణయించడాన్ని భారత జాతీయ మహిళా సమాఖ్య స్వాగతిస్తుందన్నారు మహిళా స్వయం సహాయక సంఘాలకు 90% రుణాలను బ్యాంకర్లు ఇవ్వాలని 10% మహిళా సంఘాలు భరించాలని సూచించడం మహిళలు మహిళా సంఘాలు స్వయం సమృద్ధి చెందడానికి దోహదపడతాయని తెలిపారు నవంబర్ 23 ,24 తేదీలలో హైదరాబాదులో భారత జాతీయ మహిళా సమాఖ్య నిర్మాణ కౌన్సిల్ జరుగుతుందని తెలిపారు సభ్యులు సకాలంలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ. యూనివర్సిటి లలో. గంజాయి మహమ్మారి ప్రవేశించడం. దేశ భవితకు.విచ్చిన్నం అని వీటిని అరికట్టడంలో కాలేజి యాజమాన్య లు దృష్టి పెట్టాలని ర్యాగింగ్ ను అరికట్టాలని మత్తు పదార్థాల మత్తులో యువత జీవితాలను నిర్వీర్యం చేసుకొంటూ మహిళలపై హింసకు పాల్పడుతున్న రని. వీటిని నిషేధించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు ఈ నమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు.మల్లయ్య తదితరులుపాల్గోన్నారు ఈ మహాసభలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగంది గౌర వ అధ్యక్షురాలిగా ఓదెమ్మ అధ్యక్షురాలిగా విజయ ప్రధాన కార్యదర్శి గా రమ ఉపాధ్యక్షురాలు గా తిరుమల, సుజాత,సౌజన్య, సహాయ కార్యదర్శులుగా రేణుక, విజయ లక్ష్మి, లను ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు. మోహన్ పట్టణ కార్యదర్శి కనకరాజ్ తదితరుల పాల్గోన్నారు.



# కేటీఆర్ ప్రజలను రెచ్చగొడుతోండు

**ప్రజాస్వామ్య బద్దంగానే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన**

**పదేళ్లలో జరగని అభివృద్ధి, సంక్షేమం 11 నెలల్లో నే సాధించాం**

**వరంగల్ లోనే మొదటి విజయోత్సవ సభ**

**పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**

హనుమకొండ, నవంబర్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : ఫార్మా సిటీ పేరుతో కేటీఆర్ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండ నయీంనగర్ లోని శ్రీ రస్తు కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేటీఆర్, హరీశ్ రావులపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసేందుకు కేటీఆర్, హరీశ్ రావులు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు.

ఇక్కడే విజయోత్సవ సభ..

రాణి రుద్రమదేవి ఏలిన ఖిల్లా ఓరుగల్లు జిల్లాలో మొట్ట మొదటి విజయోత్సవ సభ నిర్వహించుకోవాలని ప్రభుత్వ నిర్ణయించిందని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. గడిచిన 11నెలలుగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, అభివృద్ధిలో దూసుకుపోతున్నామని వెల్లడించారు. క్షేత్ర స్థాయిలో మన పనీతిరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రతిపక్షం సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నప్పటికి నిజమైన లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. వారు ఎన్ని అప్రజాస్వామిక పనులు చేసినా కాంగ్రెస్ మాత్రం ప్రజాస్వామిక పద్ధతిలోనే ముందుకు వెళుతుందన్నారు.



ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాపై వరాల జల్లు కురిపించనున్నట్లు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. అదే విధంగా నగరంలోనూ అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వవిప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగారాజు, గండ్ర సత్యనారాయణ రావు, డాక్టర్ మురళి నాయక్, మేయర్ గుండు సుధారాణి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పైడాకుల అశోక్, ప్రకాష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, టీపీసీసీ నాయకులు, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి డివిజన్ పోలిస్ అధికారిగా ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన అడ్డూరి రాములు ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు పంపిణీ శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యం రావు మాజీ కౌన్సిలర్ హమీద్ తదితరులు పాల్గొన్నారు

## అభిమానం చాటుకున్న ఎన్ ఎస్ యు ఐ నాయకులు నల్ల పోతురాజు శ్రీకాంత్



మెట్ పల్లి నవంబర్ 16 (వుదయం విలేకరి) మెట్పల్లి పట్టణ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో తన అభిమానం చాటుకున్న ఇబ్రహీంపట్నం మండల ఎన్ ఎస్ యు ఐ నాయకులు నల్లపోతు రాజు శ్రీకాంత్ తన రక్తంతో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఫోటోని ఆర్ట్ వేయించడం అందజేసి అనంతరం సుజిత్ రావు ను సన్మానించారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ కూన రాకేష్ జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సింగరపు అశోక్ వెంకట గిరి సాల్ల సునీల్ మెహబూబ్ ఖాన్ యండి జాఫర్ బైండ్ల శ్రీకాంత్ కుంటాల వికాస్ ముద్దం ప్రశాంత్ సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ ధర్మారం గ్రామాల్లోని ప్రభుత్వ సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం సందర్శించారు ఈ సందర్భంగా కేంద్రంలో రైతులతో జువ్వాడి కృష్ణారావు మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సన్న వడ్లకు ప్రభుత్వం మద్దతు ధర తో పాటు 500 రూపాయలు బోనస్ చెల్లించి కొనుగోలు చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాపురెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ జడ్పిటిసి సభ్యురాలు సరోజన మాజీ కేడీసీసీ డైరెక్టర్ నగునూరి గంగాధర్ గౌడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు సుభాష్ రెడ్డి రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ ధర్మారం గ్రామాల్లోని ప్రభుత్వ సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం సందర్శించారు ఈ సందర్భంగా కేంద్రంలో రైతులతో జువ్వాడి కృష్ణారావు మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సన్న వడ్లకు ప్రభుత్వం మద్దతు ధర తో పాటు 500 రూపాయలు బోనస్ చెల్లించి కొనుగోలు చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాపురెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ జడ్పిటిసి సభ్యురాలు సరోజన మాజీ కేడీసీసీ డైరెక్టర్ నగునూరి గంగాధర్ గౌడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు సుభాష్ రెడ్డి రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల వితరణ



మెట్ పల్లి నవంబర్ 16 (వుదయం విలేకరి) మెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1979 బ్యాచ్ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్దులు నేర్పిన పాఠశాలకు శనివారం 16 వేల రూపాయలు వెచ్చించి సౌండ్ సిస్టమ్ కొని అందించారు ఈ విద్యా సంవత్సరం నుండి ఏటా పదవ తరగతి లో 10 జీపీఏ ఉత్తీర్ణత సాధించిన ఉత్తమ విద్యార్థులకు 1116 రూపాయల చొప్పున నగదు బహుమతి స్వంతంగా అందిస్తానని కోట గంగాధర్ వంగరి మధు వేర్వేరుగా ప్రకటించారు 45 ఏండ్ల క్రితం తాము చదివిన తరగతి గదిలో కూర్చొని ఎంతో అనుభూతిని పొందారు ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏడీఈ మనోహర్ బొమ్మకంటి అనిల్ కోట గంగాధర్ పొహర్ హేమచంద్ర ఎండి రజీయొద్దీన్ బచ్చు వెంకట రమణ తోగిటి భూపాల్ రాజమనోహర్ వంగరి మధుసూధన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు చందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

## హుండీ లెక్కింపు...

కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు తేదీ 18 11 2024 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు దేవాదాయ శాఖ అధికారులు గ్రామ పెద్దలు భక్తుల సమక్షంలో ఆలయ మండపంలో విప్పి లెక్కించుటకు నిర్ణయించడమైనది ఆలయ ఈవో ఎం విక్రమ్ తెలియజేశారు

## అయ్యప్ప స్వాముల భిక్ష...

**–టిపిసిసి డెలికేట్ కల్వకుంట్ల సుజిత్ రావు**
**–మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డి**



మేట్ పల్లి నవంబర్ 16 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం పాతదాంరాజ్ పల్లి గ్రామంలో అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు బిక్ష కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి ఈకార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి ఇప్పపల్లి గణేష్ గోపిడి నరేష్ రెడ్డి కొత్తూరి గంగారెడ్డి గడ్డం రాజేందర్ కొత్తూరి నారాయణ మొగిలి రాజేందర్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సురభి నవీన్



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్

## మృతుని కుటుంబాని పరామర్శ 5000 ఆర్థిక సాయం

**–సింగిల్ విండో డైరెక్టర్ మ ట్ట వెంకటయ్య గౌడ్**



వెల్దండ నవంబర్ 16 (వుద యం ప్రతినిధి )మండల కేంద్రానికి చెందిన వారణాసి ముత్యాలమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి
వారణాసి రామస్వామి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేశారు కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు
కొయ్యల పుల్లయ్య ,ఎండి రషీద్, గుద్దటి కిష్టాలు, కొండిగాడి శ్రీను, ఆనంద్, రంగరాతి వెంకటయ్య ,వారణాసి రాములు, హనుమంతు, బొక్కల గణేష్, శ్రీశైలం, శివ పాల్గొన్నారు

## మార్కెట్ యార్డును సందర్శించిన అడిషనల్ కలెక్టర్



మెట్ పల్లి నవంబర్ 16 (వుదయం విలేకరి) మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు పర్యవేక్షచండానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆర్డీఓ శ్రీనివాస్ కు పుష్పగుచ్చేం అందజేసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అనంతరం అడిషనల్ కలెక్టర్ ఆర్డీఓ లతో కలసి బండలింగాపూర్ లోని వడ్ల బిటు ను వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతో కలిసి సందర్శించారు

## మృతుని కుటుంబనికి పరామర్శించిన ఎమ్మెల్యే.



(కామారెడ్డి మద్నూర్ మండలం అవల్గావ్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్ గారి తండ్రి సంగ్రామ్ పటేల్ గారు ఇటీవలే మృతి చెందారు..విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఎమ్మెల్యే తో పాటు ముఖ్య నాయకులు ఉన్నారు..

## మెట్ పల్లి జడ్పీహెచ్ఎస్ 1979 ఎస్సెస్సీ విద్యార్థుల వితరణ...



మెట్ పల్లి నవంబర్ 17 (వుదయం విలేఖరి) మెట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1979 బ్యాచ్ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు విద్యా బుద్దులు నేర్పిన పాఠశాలకు శనివారం 16 వేల రూపాయలతో సౌండ్ సిస్టమ్ అందించారు ఈ సంవత్సరం నుండి ఏటా 10వ తరగతి లో 10 జీపీఏ ఉత్తీర్ణత సాధించిన ఉత్తమ విద్యార్థులకు 1116 రూపాయల నగదు బహుమతి అందిస్తానని కోట గంగాధర్ వంగరి మధు ప్రకటించారు 45 ఏండ్ల క్రితం తాము చదివిన తరగతి గదిలో కూర్చొని గత అనుభూతిని నెమరువేసుకున్నారు ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏడీఈ దురిశెట్టి మనోహర్ అనిల్ గంగాధర్ హేమచంద్ర రమణ రజీయొద్దీన్ భూపాల్ రాజు ప్రధానోపాధ్యాయులు మధు చందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి...

**–ఔట్సోర్సింగ్ వర్కర్స్ నిరసన...**



మెట్ పల్లి నవంబర్ 16 (వుదయం విలేకరి ) మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం ముందర ఔట్సోర్సింగ్ వర్కర్స్ అందరూ కలిసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని నిరసన తెలియజేశారు అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు ఈకార్యక్రమంలో జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలి పర్మినెంట్ చేసేంతవరకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలి రాష్ట్ర ప్రభుత్వమే ఒకటవ తారీకు నుండి 5వ తారీఖు లోపు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి కార్మికుల పై పని భారాన్ని తగ్గించాలి బస్తీలు రోజురోజుకూ పెరుగుతున్నాయి కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా పెంచాలి కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ఐదు లక్షల రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి ఇంట్లో ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి అలాగే జగిత్యాల జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలి పై సమస్యలను పరిష్కరించకుంటే డిసెంబర్ నెలలో పోరాటాలు చేస్తామని సూచించారు ఈకార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారి బర్ల లక్ష్మణ్ ఎల్ శ్రీకాంత్ యు శ్రీను కే రమేష్ మధురమ్మ వై నర్సయ్య టి సుమన్ సాయిలు వాజిద్ తదితర కార్మికులు పాల్గొన్నారు

## సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన...

**–ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పురానీ పెట్ ఉన్నత పాఠశాలలో 13.5 లక్షలతో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆలోచనలు చేసి వాటిని సాధించడానికి కృషి చేయాలని క్రీడల్లో చదువులో గెలుపు ఓటములు సహజమన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి కృషి చేస్తుందని రాష్ట్రంలో స్కిల్ యూనివర్శిటీ స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తుందని జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాలకి 5 కోట్ల తో నూతన భవనం తరగతి గదులు మంజూరు చేయడం జరిగిందన్నారు రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందని జగిత్యాల కి కూడా త్వరలో పాఠశాల రానుందన్నారు తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని గుర్తు చేశారు అధికారులు ప్రజా ప్రతినిదులు కలిసి పని చేస్తేనే అభివృద్ధి పనులు సాధ్యం మన్నారు ప్రతి ఒక్కరూ భాధ్యత తో పని చేయాలని కోరారు బీర్ పూర్ కేజీబీవి ప్రారంభం విషయంలో ఆలస్యం కావడం చాలా బాధాకరమన్నారు సైన్స్ ల్యాబ్ ఏర్పాటు తో విద్యార్థులు సాంకేతిక సైన్స్ పరిజ్ఞానానికి చాలా దోహదం చేస్తాయని దాతలు పూర్వ విద్యార్థులు సహకారంతో సైతం పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కమిషనర్ చిరంజీవి వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం స్థానిక కౌన్సిలర్ పులి రమ హెడ్ మాస్టర్ రాజయ్య ఏఈ ధనుంజయ్
కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ ఎంఈఓ భీమయ్య పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు కౌన్సిలర్ కోరే గంగమల్లు నాయకులు బట్టు సుధాకర్ వీరబత్తిని శ్రీనివాస్ కోలగాని సత్యం పుల్ల మల్లయ్య ప్రభాథ్ సింగ్ ఠాగూర్ కత్రోజ్ గిరి గట్టు రాజు రంగు మహేష్ ఏనుగుల రాజు చోట్ల మనోహర్ క్రాంతి సంగెం శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రథోత్సవం...



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం అభిషేకం విశేష అలంకరణ సూర్య హెూమం అనంతరం రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి రథోత్సవం ముందు మహిళలు కోలాటాలు హరినామ సంకీర్తనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల ఎంపీడీవో వి రామకృష్ణ ఆలయ ఈవో ఏం విక్రమ్ అర్చకులు యజ్ఞాచార్యులు చక్రపాణి మధుసూదనా చారి ఆలయ అర్చకులు టి వెంకటరమణ కటుకం రాజేష్ బర్కం గంగ లక్ష్మీ నర్సయ్య గంద్ర గోపాల్ రావు ద్యాగ రాజారెడ్డి పోతు కంటి రాజేశం గౌడ్ పిట్టల రమేష్ నూతిపెల్లి మధు గ్రామ మాజీ సర్పంచ్ తోట శారద లింగారెడ్డి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ సత్యంరావు ద్యాగ గంగాధర్ విటల్ రవీందర్ రెడ్డి సిబ్బంది పీ నరసయ్య కె రాజేందర్ ఆర్ గంగాధర్ గ్రామ ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ...

**–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి ) కోడిమ్యాల మండలంలోని గంగారాం తండా గ్రామంలో ప్యాక్స్ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని తనిఖీ చేశారు సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని తెలుసుకున్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈకార్యక్రమంలో ఆర్డిఓ మధు సూదన్ డిఆర్డిఓ రఘు వరుణ్ ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

